క్రీడలు మానసిక వికాసానికి దోహదం

మాట్లాడుతున్న జిల్లా యువజన, క్రీడల అధికారి ధనుంజయ్

ఆలేరురూరల్, మే 31: క్రీడలు మానసిక, శారీరక వికాసానికి దోహదపడుతాయని జిల్లా యువజన, క్రీడల అధికారి దనుంజయ్‌లు అన్నారు. శనివారం మండలంలోని శారాజీపేట జడ్పీహెచ్ఎస్‌లో ప్రభుత్వం నిర్వహించిన వేసవి క్రీడలు ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వేసవి సెలవుల్లో సమయాన్ని వృధా చేయకుండా చెడు వ్యసనాలకు లోను కాకుండా ఉండేందుకు ప్రభుత్వం వేసవి క్రీడా శిబిరాలను నిర్వహించిందన్నారు. వేసవి క్రీడా శిబిరాలను వినియోగించుకున్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతిరాజ్, పీడీ గడసంతుల మధుసూదన్, విద్యార్థులుపాల్గొన్నారు.

చొల్లేరులో కురుమ సంఘం సభ్యత్వ నమోదు

గొర్ల కాపరుల సంఘం అధ్యక్షుడిని సన్మానిస్తున్న మహేందర్

యాదగిరిగుట్ట, మే 31: కురుమ సంఘం సభ్యత్వ నమోదు జోరుగా సాగుతుంది. శనివారం చొల్లేరు గ్రామంలో కురుమ సంఘం మండలాధ్యక్షుడు కవిడే మహేందర్ ఆధ్వర్యంలో 100 మంది కురుమ కులస్తులకు సభ్యత్వాలు నమోదు చేశారు. అనంతరం గ్రామ గొర్ల కాపరుల సంఘం నూతన అధ్యక్షుడిగా కొక్కలకొండ దేవేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. అనంతరం నూతన అధ్యక్షుడిని ఆయన శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ తోటకూరి నర్సయ్య, కురుమ సంఘం నాయకుడు గవ్వల భాస్కర్, చిన్నం మల్లయ్య, తొండుగురు రవి, తోటకూరి శివరాజు, చిన్నం స్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థుల నమోదు పెంచాలి

భూదాన్ పోచంపల్లి, మే 31 : విద్యార్థుల నమోదు పెంచాలని మండల ప్రత్యేక అధికారి రమణ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా జూన్ 6 నుంచి 12 వరకు ప్రభుత్వ నిర్దేశించిన కార్యక్రమాలు అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని అన్నారు. వర్షాకాలంలో తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, పారిశుధ్య వ్యవస్థను మెరుగు పరచాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి శ్రీవాణి, ఎంఈఓ ప్రభాకర్, మండల పంచాయతీ అధికారి మజీద్, పిఆర్ హౌసింగ్ ఏఈ, ప్రధానోపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

యువత పొగ తాగుడుకు

బానిసలు కావొద్దు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షురాలు ముక్తిదా

భువనగిరి అర్బన్, మే 31. సరదాగా అలవాటు చేసుకున్న వ్యసనాలతో జీవితం అర్ధాంతరంగా ముగుస్తుందని మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఇన్‌చార్జి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షురాలు ముక్తిదా అన్నారు. న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా పొగాకు నిర్మూలనకై అవగాహన సదస్సును కోర్టు ఆవరణలో నిర్వహించి, ప్రపంచ పొగాకు నిరోధక పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత పొగతాగుడుకు బానిసలు కాకూడదని, వారి శక్తి, విజ్ఞానం దేశ సంపదని, సరదాగా అలవాటు చేసుకుంటే అది ఒక వ్యసనం లాగ మారి ప్రాణాన్ని, జీవితాన్ని ఛిద్రం చేస్తుందని తెలిపారు. బహిర్గత ధూమపానం నిషేధింపబడిందని, దీనిని అతిక్రమిస్తే రాజ్యాంగం ప్రకారం స్వేచ్ఛా హక్కును కాలరాయటమే అని, పొగాకును అందరు విడనాడాలని దీనిని మాన్పించటంలో అందరు కృషి చేయాలి అని చెప్పారు. అదనపు సీనియర్ సివిల్ జడ్జి, ఇన్‌చార్జి కార్యదర్శి శ్యామసుందర్ మాట్లాడుతూ పొగ తాగడం ఒక మానసిక రుగ్మతని, దీనిని మానివేయాలంటే తమకు తామే కౌన్సిలింగ్ చేసుకొని పొగ తాగే అలవాటు స్వయం గా మానుకోవాలన్నారు. ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ జి. స్వాతి మాట్లాడుతూ పొగాకుకు బానిసలు కాకూడదన్నారు. కాలేజీ విద్యార్థులకు, గ్రామీణ, పట్టణ వాసులలోని యువతకు కౌన్సిలింగ్ నిర్వహించి పొగాకు మాన్పించటంలో కృషి చేయాలని తెలిపారు. జిల్లా మానసిక ఆరోగ్య కార్యాక్రమ అధికారి డా. ప్రీతి స్వరూప్ మాట్లాడుతూ పొగ త్రాగటం, హుక్కా, పొగాకు నమలడం వంటి వాటికి బానిసలైతే ఎలాంటి అనారోగ్య సమస్యలు, క్యాన్సర్ బాధితులుగా మారే విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గౌడ్, జనరల్ సెక్రటరీ బొల్లేపల్లి కుమార్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ శంకర్, భువనగిరి కోర్టు సిబ్బంది, పోలీస్ కానిస్టేబుల్స్, కక్షిదారులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

అర్జంటుగా కావలెను
Part time/full time jobs PMCCS SVE ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ, యువకులు కావలెను. అర్హత:Inter/Degree, Cont:9010925134, 8688689268.

FINANCE
★Project Finance... MSME, CGTSME, Seed Funding, Private Equity, Venture Capital, Laisoning Services @ KPHB. 7032631468.
NT-350515-All

WANTED
★AN Infra DVLP సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్స్ కావలెను. యాదాద్రి సమీపంలో వెంచర్లకు @ రాక్‌టౌన్ కాలనీ, అలకాపురి, L.B.Nagar, హైదరాబాద్. సంప్ర: 9989747788.
NT-325337-All

PLOT FOR SALE
★సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

LOST
★I, ADIMALLA PARUSHURAM, Resident of 2-177/2, Mupparam, Nidamanoor, Nalgonda, have Lost My Passport, Passport No. M7952031, issued at Hyderabad on 08/04/2015. If found, please Contact: 9902064242.
NT-12141

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్

పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్

ఆలేరురూరల్, మే 31: దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు. శనివారం మండలంలోని శ్రీనివాస్‌పురం గ్రామంలో దుర్గాదేవి పండుగ నిర్వహించగా ఆయన హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వడ్ల నవ్యశోభన్‌బాబు, అధిక సంఖ్యలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు వెంకటయ్య

యాదగిరిగుట్ట, మే 31: జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు, ప్రధాన కూడళ్ల వద్ద జాతీయ జెండాలతో పాటు పార్టీ జెండాలను ఆవిష్కరించాలన్నారు. ప్రతి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనాలని అన్నారు.

రజతోత్సవ సభకు తరలిన జర్నలిస్టులు

టీజేఎఫ్ రజతోత్సవ సభకు తరలివెళుతున్న జర్నలిస్టులు

ఆత్మకూరు(ఎం) మండలం నుంచి..

ఆత్మకూరు(ఎం), మే 31: హైదరాబాద్‌లో శనివారం జరిగిన టీజేఎఫ్ రజతోత్సవ సభకు ఆత్మకూరు(ఎం) మండలం నుంచి జర్నలిస్టులు తరలివెళ్లి సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు నగేశ్, పాండు రంగం, మల్లేశ్, భాస్కర్, వెంకటేశ్వర్లు, నవీన్, ఉదయ్, ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

బొమ్మలరామారం, మే 31 : మండలంలో అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేశ్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఆయన ఆధ్వర్యలలో సీపీఐ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంల ఆయన మాట్లాడుతు బీజేపీ కేంద్రంలోకి అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికుల హక్కుల హరించే కొత్త చట్టాలు తేవడంతో పాటు నిత్యావసర వస్తువులు ధరలను విపరీతంగా పెంచడంతో పేదలపై అధిక ఆర్థిక భారం పడుతుందని అన్నారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై కార్యకర్తలుప్రజాపోరాటాలకు సిద్ధంగా ఉండాలని అన్నారు. అనంతరం సీపీఐ గ్రామశాఖ అధ్యక్షురాలు దార్ల మమతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సీపీఐ జిల్లాకమిటీ సభ్యులు వడ్లకొండ భారతమ్మ, రేపాక మీనయ్య, ఎడుజర్ల సాయిలు, చిప్పల జయమ్మ, అమృత, మమత తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

భూదాన్ పోచంపల్లి, మే 31 : మున్సిపల్ పరిధిలోని సీతవాణిగూడెంలో ఇటీవల ఒంటెద్దు సాయికుమార్ ప్రమాదవశాత్తు మృతి చెందాడు. బాధిత కుటుంబానికి మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డి రూ5000ల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సామల సుధాకర్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సామల రాజిరెడ్డి, నాయకులు గంగాదేవి మహేష్, తంత్తరపల్లి భానుచందర్, శివారెడ్డి పాల్గొన్నారు.

3 నుంచి రెవెన్యూ సదస్సులు

తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి

బీబీనగర్, మే 31 : మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో జూన్ 3వ తేదీనుంచి 19 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ పి.శ్యామ్‌సుందర్‌రెడ్డి ఓప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాల ప్రజలు ఏవైనా భూ సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ అధికారులకు అర్జీలను అందించి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

బునాదిగాని కాల్వను త్వరగా పూర్తి చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి దామోదర్‌రెడ్డి

మాట్లాడుతున్న దామోదర్‌రెడ్డి

మోత్కూరు, మే 31: మోత్కూరు, అడ్డగూడూరు మండలాల రైతులకు సాగు నీరందించే బునాదిగాని కాల్వను సత్వరమే పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కౌన్సిల్ సమావేశం కేఆర్ భవనంలో యాదగిరి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రుణమాఫీని పూర్తి చేయాలన్నారు. శరతులు లేకుండా ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపిక చేసి రూ.5 లక్షలను ఇవ్వాలన్నారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం తప్పదని తెలిపారు. గొలుసుల యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మోత్కూరు పట్టణ శాఖ కార్యదర్శిగా బోయిన ఉప్పలయ్య, సహాయ కార్యదర్శి గోలుసుల యాదగిరి, కడమంచి వీరస్వామి, కొండగడప శాఖ కార్యదర్శి తొంట తిరుపతయ్య పాటిమట్ల శాఖ కార్యదర్శి దొండ రాములు, దాచారం కార్యదర్శిగా సిగిరి మత్స్యగిరి, బుజిలాపురం శాఖ కార్యదర్శి చేతరాశి సత్తయ్య, పొడిచేడు శాఖ కార్యదర్శి ఎర్రబాబు, దత్తప్పగూడెం కార్యదర్శి వల్లపు అంతయ్య, ముశిపట్ల కార్యదర్శి ఎండీ అబ్బాస్ అలీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, గీతపని వారల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, నాయకులు మల్లేశం, పోచం కన్నయ్య, పెండెం వెంకటేశ్వర్లు, జంగ నర్సయ్య, అశోక్, లక్ష్మీనర్సయ్య, ఆనంద్ పాల్గొన్నారు.

పొగాకు రహిత సమాజాన్ని నిర్మిద్దాం

మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి

భూదాన్ పోచంపల్లిలో ర్యాలీ లో పాల్గొన్న మండల వైద్యాధికారిని శ్రీవాణి, వైద్య సిబ్బంది

మోత్కూరు లో అవగాహన ర్యాలీలో పాల్గొన్న వైద్యారోగ్యశాఖ ఉద్యోగులు

భూదాన్ పోచంపల్లి, మే 31 : పొగాకు రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పట్టణంలో భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాకుతో చేయబడిన ఉత్పత్తులకు దూరంగా ఉండాలని, పొగాకు తీసుకునేవారు పూర్తిగా మానేయాలని సూచించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పోతారెడ్డి, సూపర్వైజర్లు అరుంధతి, శ్రీనివాస్, ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మణ్ బాబు, బేగ్, భవాని, నాగమణి, లత, ఆరోగ్య కేంద్ర ఉద్యోగులు ల్గొన్నారు .

ఆరోగ్యం పాడు చేసుకోవద్దు

మోత్కూరు, మే 31: ఆరోగ్యాన్ని పాడు చేసే నిషేధిత పొగాకు ఉత్పత్తులను వాడొద్దని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ హేమంత్‌కుమార్ అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పీహెచ్‌సీ, సంబంధిత సబ్ సెంటర్లలో ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. పొగాకు, గుట్కాలను వాడితే ఆరోగ్యం పాడవుతుందన్నారు. శ్వాస కోశ సంబంధిత రుగ్మతలతో ఇబ్బందులు పడతారన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. పీహెచ్‌సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

పేదింటి కుటుంబాలకు కల్యాణలక్ష్మి వరం

మోత్కూరు, మే 31: పేదింటి కుటుంబాలకు కల్యాణ లక్ష్మి వర మని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 87 మంది లబ్దిదారులకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. తహసీల్దార్ పోల్నేనేని జ్యోతి, ఎంపీడీవో బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

బొమ్మలరామారం, మే 31: శ్రీ కృష్ణుని నిజబోధన త్రైత సిద్ధాంత భగవద్గీతయేనని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక సభ్యులు దేవేంద్ర, శంకర్‌లు అన్నారు. మేడిపల్లి, మైలారం గ్రామంలో శనివారం వారు త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాము, లింగస్వామి, భాస్కర్, బుచ్చిబాబు, రామకృష్ణ, అశోక్, నితిన్, కవిత, లలిత, మంజుల మాధవి, లావణ్య, శ్రీరామ్, సాయిరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్జి మహంతి వైష్ణవి

బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయడం నేరం

జడ్జి మహంతి వైష్ణవి

చౌటుప్పల్, మే 31: బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయడం నేరమని చౌటుప్పల్ కోర్టు జడ్జి మహంతి వైష్ణవి అన్నారు. శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. పొగ పీల్చే వారి కన్నా చుట్టుపక్కల ఉన్న వారికే ఎక్కువ ప్రమాద మన్నారు. ఇందుకోసం పొగాకు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, కోశాధికారి జెల్లా రమేష్, కార్యవర్గ సభ్యులు ఎండీ ఖయ్యూమ్ పాష, మాజీ అధ్యక్షులు ఎలమొని శ్రీనివాస్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, తాడూరి పరమేశ్, గంగాదేవి రవీందర్, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై నర్సిరెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యోగాను జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలి

సంస్థాన్ నారాయణపురం, మే 31: మండల కేంద్రంలో జిల్లా యువజన , క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటు వంటి ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం ముగింపు కార్య క్రమం శనివారం ప్రభుత్వ బాలుర పాఠ శాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ధనంజనేయులు , స్థానిక ట్రైనింగ్ ఎస్సై కట్ట శివ శంకర్ రెడ్డి పాల్గొని శిక్షణలో పాల్గొన్న బాల బాలికలకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరాన్ని ఉపయోగిం చుకున్నటువంటి బాలబాలికలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ యోగాను, ఆటలను జీవితంలో భాగస్వా మ్యం చేసుకోవాలని తెలిపారు. ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు క్రీడల్లో రాణించడానికి దోహ దపడతాయని అన్నారు. అదేవిధంగా భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ సిబ్బంది భార్గవి , టైక్వాండో మాస్టర్ గుర్రం కృష్ణ, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు సిలువేరు సైదులు,బద్దుల మురళి తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు నిర్మించాలని యువకుల పాదయాత్ర

గ్రామపంచాయతీ ఎదుట నిరసన దీక్ష చేపట్టిన యువకులు

సంస్థాన్ నారాయణపురం, మే 31: గుజ్జ గ్రామంలో లింక్ రోడ్ల నిర్మాణం లేకపోవడంతో రైతులు ,గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. లింకు రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని గ్రామానికి చెందిన కొందరు యువకులు రోడ్లపై పాదయాత్ర చేసి గ్రామపంచాయతీ ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుజ్జ నుంచి చల్మడ, ఏపూరు, లింగ వారి గూడెం, కోతులారం వరకు లింకు రోడ్లను పూర్తి చేయాలని యువకులు డిమాండ్ చేశారు. ఎలిజాల శ్రీను, చిన్నం ప్రశాంత్ కుమార్, బొద్దుల సాంబశివరావు, పగిళ్ల శ్రీకాంత్, ఏనుగుల బాబు, చిన్నం రాజీవ్, పడసనబోయిన శంకర్, బంగారు వేణు,శ్రీపతి సమరసింహారెడ్డి, పోలోజు ప్రకాశ్, వెలిజాల శ్రీకాంత్, పరసనబోయిన లింగస్వామి, దోటి సీతారాం, గోపరాజు మని, వెలిజాల మహేశ్, పోలోజు శివ పాల్గొన్నారు.

ముంపు గ్రామ నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేయాలి

అధికారులను నిలదీస్తున్న బీఎన్ తిమ్మాపూర్ ప్రజలు

భువనగిరి అర్బన్, మే 31 : బస్వాపురం రిజర్వాయర్‌లో ముంపుకు గురైన బీఎం తి మ్మాపూర్ గ్రామ ప్రజలకు రూ.19 కోట్లు రావాల్సి ఉండగా కేవలం 30 కోట్లు మాత్రమే ప్రభుత్వం విడుదల చేసిందని పూర్తిస్థాయిలో విడుదల చేయాలని గ్రామ ప్రజలు ఆర్డీఓ కృ ష్ణారెడ్డిని కోరారు. శనివారం బాధితులు ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కృష్ణారెడ్డితో తమగో డును వివరించారు. ఈ సందర్భంగా గ్రామ బాధితులు మాట్లాడుతూ గ్రామంలోని ముం పు గురైన ఇండ్లకు రూ.109 కోట్లు రావాల్సిఉండగా కేవలం 30 కోట్లు విడుదల చేశారని బాధితులు అధికారులను పూర్తిస్థాయిలో విడుదల చేయాలని డిమాండ్ చేశా రు. గ్రామంలో విడుదల చేసిన డబ్బులు కేవలం బీసీలకు మాత్రమే ఖాతాలో జమ అయ్యాయని అన్ని కులాల వారికి జమ అయ్యే విధంగా చూడా లని కోరారు.

బాధితుల కుటుంబాలకు

ఆర్థిక సాయం

ఆత్మకూరు (ఎం), మే 31 : మోదుగుబావిగూడెంలో అక్కెనపల్లి రామక్క, సర్వేపల్లిలో మచ్చ ఇస్తారి శనివారం మృతి చెందారు. బాధితుల కుటుంబాలకు కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కోప్పుల హరిదీప్‌రెడ్డి సహకారంతో అందజేసిన రూ.10వేలను స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఒక్కో కుటుంబానికి రూ. 5వేల చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రమేశ్, రాములు, సుధాకర్, వెంకన్న, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.